COPYRIGHT STATEMENT

ప్రజాశక్తి

Vol. 2, no. 77

(Mar. 22, 1947)

బెజవాడ, 1947

Prajāśakti

Vol. 2, no. 77

(Mar. 22, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 | 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 22-3-47 శనివారం [సంచిక 77

అహమ్మదాబాద్‌లో సమ్మె వ్యాపిస్తూంది

10 వేలమందిపైగా సమ్మెచేస్తున్నారు

అహమ్మదాబాద్, మార్చి 20

ఎర్రజెండా యూనియను నాయకత్వాన నేడు మరి 15 మిల్లులలో ... వ సిప్టు పనివారు పనిమానారు. రాత్రి షిప్టువారికి రూపాయకు 2 అణాల అధికవేతనం ఇవ్వాలని వారికోర్కె.

ఇంతవరకు 10600 మంది సమ్మెచేస్తున్నారు.

పీపుల్సు ఏజ్ కాశ్మీర్ రాకూడదట

పత్రికలపై సంస్థాన ప్రభుత్వం కోపం

జమ్మూ, మార్చి 20

జమ్మూ, కాశ్మీర్ సంస్థానపు సరిహద్దులలో ... నుంచి వెలువడుతూన్న 'పీపుల్సుఏజ్', ... (రెండు దినపత్రికలు) అనేవారపత్రికలు రాకూడదని నిషేధించారు.

అసెంబ్లీపార్టీ నాయకుడు రామస్వామి రెడ్డియార్

ప్రకాశంగారు ఎన్నికలో ఓడిపోయారు

ప్రకాశంగారికి 73 వోట్లు రెడ్డియారుకు 116 వోట్లు

మద్రాసు, మార్చి 21

ఈరోజు కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీసమావేశమయింది నాయక పదవికి ఓమందూరు రామస్వామిరెడ్డియార్‌ను ఎన్నుకున్నారు. ఎన్నిక పోటీలో రెడ్డియార్‌కు 116 వోట్లు, ప్రకాశంగారికి 73 వోట్లు వచ్చాయి.

కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ సమావేశం

కాంగ్రెసు అసెంబ్లీపార్టీ సమావేశానికి వైద్యనాథఅయ్యరు చైర్మన్‌గా ఎన్నుకోబడ్డారు.

కృపలానీ 15 నిముషములు ఉపన్య సించారు.

డాక్టర్ టి. యస్. యస్. రాజన్ ఓమందూరి రామస్వామిరెడ్డియార్‌ను నాయకునిగా ప్రతిపాదించారు. కళా వెంకటరావుగారు బలపరచారు.

ప్రకాశంగారిని కె. వరదాచారిగారు ప్రతిపాదించారు. శ్రీమతి లక్ష్మీశంకరయ్యరు బలపరచారు.

బాలటుద్వారా వోటింగు జరిగింది.

తొలివార్తలు

నిన్నరాత్రి బాంక్వెటింగ్ హాలులో కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ సభ్యుల ప్రత్యేక సమావేశం జరిపి ప్రధాని ప్రకాశంగారు ఐక్యత యొక్క అవశ్యకతను గురించి ఉపన్యసించి, సభ్యులంతా తనతో సహకరించాలని కోరారు. సభకు వచ్చిన 120 మందిసభ్యుల ఉపన్యాసం విని వెళ్ళిపోయారు.

ప్రకాశంగారి యెడ విశ్వాస రాహిత్య తీర్మానంమీద సంతకంపెట్టిన 134 గురు సభ్యులలో 110 మంది సమావేశమై ఓమందూరి రామస్వామి రెడ్డియార్ గారిని బలపరచడానికే తీర్మానించారు.

కృపలానీ ప్రయత్నాలు

కేరళ రాష్ట్ర పంచారంనుండి కృపలానీ నేటి ఉదయం మద్రాసు తిరిగి వచ్చారు. వచ్చిన ఒకటి రెండు గంటలలోనే ప్రధానితో సంప్రదించారు.

నేటి మధ్యాహ్నం 3-30 గంటలకు కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నాయకుని ఎన్నుకొనేటందుకు బాంక్వెటింగ్ హాలులో సమావేశమయింది. పార్టీసభ్యులు 196 గురిలో 175 గురు సభకు వచ్చారు. సభలోకి పైవారి నెవ్వరినీ రానీయలేదు.

కాంగ్రెస్ అధ్యక్షులు కృపలానీ సభకు వచ్చారు. బ్లాంక్వెటింగ్ హాలుముందు ఇసుకవేస్తే రాలకుండా జనం ప్రోగుపడ్డారు. కృపలానీ భవనంలో ప్రవేశించడమే దుర్లభమయిపోయింది.

సివిల్ సర్వీస్ భవిష్యత్తు

కొన్ని వారాలలో తేలుతుందట

లండన్, మార్చి 20

భారతదేశంలోని సివిల్‌ఉద్యోగులందరూ ఇప్పుడు ఇండియామంత్రి అధీనంలో ఉంటున్నారు. ఈ ఉద్యోగవర్గం తొలినుండీ బ్రిటిష్‌ప్రభుత్వ పీడనకు పునాదిగా ఉంటూ వచ్చింది. ఎలాంటిపరిస్థితులు వచ్చినా ఈ ఉద్యోగులమీద ఆధారపడే బ్రిటిష్‌సామ్రాజ్యవాదులు తమ నిర్బంధవిధానాన్ని నిరంకుశంగా నడపగలుగుతూ వచ్చారు.

ఈ ఉద్యోగులపైన కేంద్రానికి కానీ, రాష్ట్రాలకు కానీ అధికారంలేదు. చాలఏండ్లుగా ఈసివిల్‌సర్వీసును కేంద్రప్రభుత్వం అధీనం చేయవలసిందని భారత రాజకీయపార్టీలు కోరుతూ వచ్చాయి. బ్రిటిష్ రాయబారివర్గం ఇండియాకు వచ్చినప్పటినుండీ ఈ ఉద్యోగాలను రద్దుచేస్తామంటూ బ్రిటిష్ ప్రభుత్వం అంటూనేవుంది, కాని ఇంతవరకు ఆచరణలో ఏమీ కనిపించడంలేదు.

రాయటర్ విలేఖరి మట్టుకు యిప్పటి కప్పుడు ఈవిషయమై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచి స్తున్నదని మరచిపోకుండా చెబుతూంటాడు. త్వరలోనే ఈ ఉద్యోగ పద్ధతిని రద్దుచేస్తూ బ్రిటిష్ ప్రకటన వెలువడుతుందని రాయటర్ విలేఖరి రాస్తున్నాడు. 1948జూన్‌లోగానే ఈ పని జరుగవచ్చునట.

భారత కేంద్ర ప్రభుత్వం ఒత్తిడివల్ల త్వరలోనే కొద్ది వారాలలో బ్రిటన్ ప్రకటన చేస్తుందట. ఈ ప్రకటనపై పార్లమెంటులో చర్చకూడా జరుగవచ్చునట.

కొత్త వైస్రాయి వస్తూనే, సంప్రదాయానుసారంగా ఆచరణలో అదివరకే ప్రభుత్వం లాగా కేంద్ర ప్రభుత్వానికి కొన్ని అధికారాలు అప్పగిస్తాడనికూడ రాయిటర్ ప్రచారం చేస్తున్నాడు. కాంగ్రెస్ వర్కింగుకమిటీ కోరింది కాబట్టి దానిని పూర్తిగా నిరోధించి నట్టు కాకుండా శుష్కవాదాలతో కాలం గడుపుతున్నారు. కొత్త వైస్రాయి ఏదో తెస్తున్నాడనే ఆశావాతావరణం సృష్టం చేయాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రయత్నం. అంతేగాని ఇందులో ఏమీలేదు.

కొత్తగా అధికారాన్ని అప్పగించే చట్టం పెట్టిందాకా 1947 మార్చికి మధ్యలో చేయబడుతుందని మరొకవార్త. ఇవన్నిటినీ చూచి భారతప్రజ వంచితంకాదు. ఎండమావులకు పాకులాడే అమాయకులు ఉండరు.

లాభాల పన్నుపై కాంగ్రెస్ లీగ్‌విభేదాలు

రాజీకి తీవ్రంగా ప్రయత్నాలు

న్యూఢిల్లీ, మార్చి 20

సెలెక్టుకమిటీ సవరణలతోపాటు వ్యాపార లాభాలపన్నుబిల్లు వచ్చేవారం ప్రారంభంలోనే కేంద్రశాసనసభలో చర్చకువస్తుంది. అప్పుడు చాల తీవ్రమైన కాంగ్రెస్ లీగు విభేదాలు బయటపడవచ్చునని అనుకుంటున్నారు.

కాంగ్రెస్‌పార్టీసభ్యులు సెలెక్టుకమిటీ నివేదికతో తమ అసమ్మతిని తెల్పుతూ వ్రాశారు. వాటిననుసరించే కాంగ్రెస్ సభ్యులు అసెంబ్లీలోకూడ కొన్ని సవరణలను పెట్టి నెగ్గించగలరట. వానిని అంగీకరించేట్టు ఏదో మధ్యేమార్గ మొకటి తాత్కాలిక ప్రభుత్వసభ్యులు తమలోగా ఏర్పరచుకోగలిగితే పరవాలేదు. లేకపోతే కాంగ్రెస్‌సభ్యుల సవరణలు నెగ్గితే అప్పుడు ప్రభుత్వస్థితి కష్టమే. ఎందుకంటే ప్రభుత్వాన్ని బలపరుస్తున్న పార్టీలలో మెజారిటీపార్టీ కాంగ్రెస్.

ఇక బడ్జెట్టును బట్టిచూస్తే సెలెక్టుకమిటీ సలహాల ప్రకారం ఆర్థికసభ్యుడు అంచనా వేసిన 30 కోట్ల ఆదాయంలో 10 కోట్లు తగ్గిపోతుంది.

కాంగ్రెస్‌వర్గాలంటున్న దేమంటే తాము చెప్పినట్టు అధికలాభాలపన్ను తిరిగి పెట్టి తమ సలహాలు పాటిస్తే ప్రభుత్వం అంచనా వేసే ఆదాయం కొరతపడదట. అదీగాక పెట్టుబడిలాభాలపన్ను మూలంగా ప్రభుత్వం కేవలం 3 కోట్లే వస్తుందన్నారు 20 కోట్ల వరకు వస్తుందని వీరంటున్నారు. కాంగ్రెస్ సభ్యులు పూర్తిగా భారత వాణిజ్యమండలి మాటలనే పలుకుతున్నారు.

ఈ విషయమై ఆర్థికసభ్యుడూ, మిగత కాంగ్రెస్ సభ్యులూ యీరోజు చాలసేపు సంప్రతింపులు సాగించారు. కాంగ్రెస్‌పార్టీకి లీగుపార్టీకి ఈ పన్నువిషయమై ఏర్పడిన విభేదాలను సర్దడానికి చాల రాయబారాలు సాగుతున్నవి. రేపుకూడా ఈ రాజీ ప్రయత్నాలు సాగుతాయి. చాలవరకు రాజీకుదురుతుందని అనుకుంటున్నారు.

ఇప్పుడు లాభాలపన్ను నాలుగోవంతు వెయ్యాలని ప్రభుత్వం అంటున్నది. కాంగ్రెస్‌పార్టీ ఎనిమిదోవంతుండాలంటుంది. ఈ రెంటికీమధ్య ఏదో మొత్తం నిర్ణయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

విదేశ పెట్టుబడి లెక్కలుతీసే ప్రయత్నం

న్యూఢిల్లీ, మార్చి 20

కేంద్రశాసన సభలో వాడిలాల్ లల్లూభాయి ప్రశ్నకు బదులుచెబుతూ, ఇండియాలో ఉన్న విదేశపెట్టుబడి లెక్కలు తీసేవిషయం ఆలోచిస్తున్నామని ఆర్థిక సభ్యుడు చెప్పాడు. లెక్కలు పూర్తిఅవుతూనే ప్రకటిస్తామన్నాడు. ఈ విషయమై స్టెర్లింగు నిల్వల రాయబారాలలో కొన్నిలెక్కలు తీశారా అని అడగ్గా అవంగతి రహస్యమన్నాడు.

బల్లూకు పూర్వం చర్యలకు ప్రజారక్షణచట్టం శిక్షించజాలదు

నాగపూర్ హైకోర్టుతీర్పు : డిటెన్యూల విడుదల

నాగపూర్, మార్చి 20

నేడు నాగపూరు హైకోర్టులో ముగ్గురు కమ్యూనిస్టు డిటెన్యూల విడుదలకై దాఖలు చేయబడిన హెబియస్ కార్పస్ పిటిషన్లను విచారణచేసి,విడుదలచేయాలనితీర్పునిచ్చారు. 1946 నవంబరులోచేయబడిన సి. పి. ప్రజాతంత్ర రక్షణచట్టంక్రింద. చట్టంచేయబడకపూర్వం చేసినపనులకు డిటెయిన్ చేసేటందుకు అధికారంలేదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. మరి ఆరుగురు కమ్యూనిస్టు డిటెన్యూల హెబియస్‌కార్పస్ పిటీషన్లు విచారణ చేయబడుతున్నాయి.

దౌర్జన్యం చేయబోతే పోలీసులకు దెబ్బలు

జబల్పూరు, మార్చి 19

జబల్పూరులో మునిసిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. పనిలోకిరా నిరాకరించిన కార్మికులను కొట్టి పనిచేయించడానికై పోలీసు పూపరింటెండెంటు పెద్ద ... బలగంతో వాళ్ళ పేటలో ప్రవేశించాడు. వెంటనే స్త్రీలు రాళ్ళతో వారి నెదుర్కొన్నారు. సూపరింటెండెంటుకు, 12 గురు పోలీసులకు గాయాలు తగిలాయి.

సమ్మె చట్టవిరుద్ధమని ప్రకటించి, ప్రభుత్వం నేడు 105 గురు కార్మికులను జైల్లో పెట్టింది. నిన్న అరెస్టుచేసిన 23 గురులో 18 మందికి 6 నెలల చొప్పున శిక్షవేసింది.

జబల్పూరులోని ఫ్యాక్టరీలలో ... వేలకు పైగా కార్మికులు నిన్న ... కోర్కెల దినం జరిపి, ఊరేగింపు, సభ చేశారు.

ప్రజాప్రభుత్వాలు పౌరహక్కుల నణచరాదు

హక్కులపై దాడిజరిగితే నిరోధించమని హితవు

ఫార్వర్డుబ్లాక్ కౌన్సిల్ తీర్మానం

ఝారియా, మార్చి 20

ఫార్వర్డుబ్లాకు కౌన్సిల్ మూడురోజుల సమావేశం నేటితో ముగిసింది, సభను ముగిస్తూ అధ్యక్షుడు మతకలహాలను తీవ్రంగా నిరోధించాలని, దేశమంతటా శాంతి కమిటీలను అన్నిపార్టీలవారితో ఏర్పరచాలని కోరాడు.

పౌరహక్కులపై ఈ తీర్మానం చేశారు :

"ప్రజల ప్రధాన హక్కులకై పోరాడుతున్నట్టు చెప్పుకొనే సంస్థలకు చెందినవారితో ఏర్పడిన ప్రజాప్రభుత్వాలు, ప్రజాతంత్ర వ్యతిరేకమైన, నిరంకుశమైన పద్ధతిని అవలంబిస్తున్నందుకు తీవ్రంగా మా అసమ్మతిని తెల్పుతున్నాము.

"ప్రజల ప్రధాన పౌరహక్కులను నాశనంచేసే పద్ధతులను వదలవలెనని కాంగ్రెస్ లీగు ప్రభుత్వాలను కోరుతున్నాం. ఆర్డినెన్సులను ఉపసంహరించాలి. వాక్, సభా, పత్రికా స్వాతంత్ర్యాలకు హామీఇవ్వాలి.

"ఇలాంటి పౌరహక్కులపై జరిగే దాడిని విరోధించవలసిందిగా దేశంలో ఫార్వర్డుబ్లాక్ సభ్యులను, శాఖలను కోరుతున్నాము. అన్ని వర్గాల పార్టీలు ప్రజలను పౌరహక్కుల సాధనకు సమీకరించవలెనని కోరుతున్నాం."

కామత్ తన ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చాడు. రాజ్యాంగసభలోను, శాసనసభల్లోను వున్న ఫార్వర్డుబ్లాక్ సభ్యులు ఎప్పుడు, రాజీనామా ఇవ్వాలో వర్కింగ్ కమిటీనిర్ణయించాలని మరొకతీర్మానంచేశారు.

పంజాబును విభజించరాదు

పంజాబు సోషలిస్టులసభ

లాహోర్, మార్చి 20

నేడు పంజాబులోని సోషలిస్టులు, అతివాద కాంగ్రెసువాదులు జరిపినసభలో పంజాబును విభజించడం దేశానికే అనర్థదాయకం అని ఉపన్యసించారు. రాష్ట్రాలకు స్వాతంత్ర్యం వున్న ఒకే భారతరాజ్యాంగంలోనే ప్రజల ఆర్థికదాస్యం తొలగగలదనీ, ఒకవేళ దేశాన్ని విభజించక తప్పక పోతే మతభేదాలనుపట్టిగాక ప్రాదేశిక విభేదాలనుపట్టి ప్రజల అభిమతం ప్రకారం అవిభజన జరగాలనీ తీర్మానించారు.

మరొక తీర్మానంలో రాష్ట్రంలో బయలుదేరిన మతకలహాలను నిరసిస్తూ, దేశంలో ప్రజల ప్రభుత్వానికి అధికారం వప్పగిస్తామని అట్లీచేసిన ప్రకటన ఈ పరిస్థితికి కారణమని ఖండించారు. జాతీయ నాయకులలో కొందరి మతావేశ ధోరణులుకూడా దీనికి కొంత కారణమని ఖండించారు.

కార్మికవర్గంపై నిర్బంధాలు మానాలి

కనీస కోర్కెలను అమలుపర్చాలి

కనీసకోర్కెల దినంనాడు రాష్ట్రంలో పలుచోట్ల సమ్మెలు, సభలు, ప్రదర్శనలు

గుంటూరు, మార్చి 18

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆదేశానుసారం గుంటూరులో "కనీస కోర్కెల దినం" అతి వైభవముగా జరిగినది. నగరమంతా సర్వవ్యాపిత సమ్మె చేసి, ...

యూనియన్ ఆదేశానుసారం, ఎం. ఎస్. ఎం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ బెజవాడ బ్రాంచి యాజమాన్యమున ది 18—3—47 న యీ దిగువ ఉదహరించిన ప్రదేశములలో అఖిలభారత కార్మికుల కనీస జీతాల దినోత్సవం జరుపబడింది.

తాడేపల్లిలో

ముసాబాదులో

... ఇంకా అనేక కార్మికుల కోర్కెలు అంగీకరించాలనీ, గుంటూరు మిట్టపల్లి వెంకట సుబ్బారావు పొగాకు కంపెనీ యజమానుల ధర్మమును అందించుచూ, తీసివేసిన కార్మికులను పెట్టుకోవాలనీ, ... ప్రకటించాలనీ తీర్మానాలు చేసారు.

(2) మద్రాసు ప్రభుత్వం ప్రజారక్షణ పేరిట ట్రేడ్‌యూనియను కిసాను నాయకులను అరెస్టు చేయుటను ఖండిస్తూ, యం. యస్. యం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ కె. యల్. నరసింహం, మొదలగు ట్రేడ్‌యూనియను, కిసాను నాయకులను వెంటనే విడుదల చేస్తూ, ... ప్రజారక్షణ బిల్లును విరమించుకోవాలని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడెను.

(3) బెజవాడ లోకోషెడ్ హెడ్ క్లర్కు ...

కాకినాడలో 1200 మంది హర్తాళ్

కాకినాడ, మార్చి 18

కాకినాడలో పేపర్ మిల్లు కార్మికులు 1200 మంది హర్తాలు చేసినారు. మధ్యాహ్నం ఊరేగింపు సాయంత్రం పిటీ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్వర్యమున కామ్రేడ్ కె అంజనేయులు అధ్యక్షతన బహిరంగసభ జరిపారు. కామ్రేడ్స్ టి. సత్యనారాయణ, కె. లక్ష్మణరావులు మాట్లాడేరు. కార్మిక దినోత్సవం ప్రాముఖ్యత గురించి చెపుతూ, కష్టజీవులకు, గుమాస్తాలకు కనీస జీవితభృతి, ఇన్సూరెన్సు, ప్రావిడెంటుఫండు, విద్యా వైద్యసౌకర్యాలు, పనిలో గంటల పరిమితి, సెలవులు, ఆరోగ్య వసతులు, పని గ్యారంటీ మొదలైనవాటిపై చట్టాలు తీసుకువచ్చి కష్టజీవులకు జీవిత హామీ కలుగజేయవలసిందని కోరుతూ ఉపన్యాసాలు యివ్వబడినవి.

ఏలూరులో పోలీసుల అటకాయింపు

ఏలూరు, మార్చి 18

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఆదేశానుసారం, ఏలూరు పట్టణకార్మిక సంఘాలు కనీస కోర్కెల దినోత్సవం ... ఊరేగింపుతో బయలుదేరుచుండగా, పోలీసు పుద్యోగులువచ్చి అటకాయించి, చెదరగొట్టారు.

రైల్వే కార్మికుల సభలు

బెజవాడ, మార్చి 18

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, యం. యస్. యం. రైల్వే ఎంప్లాయీస్ ...

పాకాలలో

పాకాల, మార్చి 17

పాకాల కార్మిక మైదానంలో ... అధ్యక్షతను రైల్వే కార్మికుల బహిరంగసభ జరిగింది. ... కాంగ్రెసు పాలనలో బ్లాకు బిల్లులు, గుండా చట్టాలు ప్రవేశపెట్టడాన్ని ఖండించారు. కార్మిక పోరాటాలను బలపరుస్తూ, కార్మిక నాయకులను వెంటనే విడుదల చేయాలనీ, ... కార్మికుల ద్రోహం చేస్తున్న రేణిగుంట రైల్వే ... తీర్మానించబడింది.

బెజవాడలో

ది 18—3—47 తేదీ రాత్రి 9 గంటలకు లోకోషెడ్ కార్మికులు కామ్రేడ్ ... అధ్యక్షతన ...

బెజవాడ మున్సిపల్ కార్మికుల సభ

బెజవాడ, మార్చి 18

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ పిలుపు ప్రకారం మార్చి 18 వ తేదీన కార్మికుల "కనీసవేతనాల దినోత్సవం" జరుపుతూ బెజవాడపట్టణ మున్సిపల్ వర్కర్సు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం వర్కర్సు కాలనీలో ఎర్రంశెట్టి అప్పలస్వామిగారి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం అరెస్టు చేసిన కార్మిక, కమ్యూనిస్టు నాయకులను వెంటనే విడుదలచేయాలని, ప్రజారక్షణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, తమ కనీసపు కోర్కెలను వెంటనే యీడేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానాలు చేశారు. సుమారు 800 మంది ...

ఫ్యాక్టరీ కార్మికులసభ

... చేయాలని, ఫ్యాక్టరీకూలీలకు సెలవురోజులలో సగంకూలీ యివ్వాలని, మొదలగు తమ కనీసపు వేతనాలపై తీర్మానములు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

రాజవోలు చేనేత పారిశ్రామికుల సమ్మె

రాజవోలు, మార్చి 18

రేపల్లెతాలూకా రాజవోలు గ్రామంలో కామ్రేడ్ నూతలపాటి పార్వతీశంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. బహిరంగసభకు ముందు సుమారు 100 మందితో ఊరేగింపు జరిగింది. బహిరంగసభలో కామ్రేడ్ దొంతు నాగయ్యగారు, కామ్రేడ్ పార్వతీశంగారు కార్మికుల కోర్కెలు ఎట్లా న్యాయమో మనమెందుకు బలపర్చాలో నేటి ప్రభుత్వం ఏవిధంగా పెట్టుబడిదారులకు లొంగిపోయిందో విపులంగా ఉపన్యసించారు. పార్టీకి శక్తికొలది విరాళాలయిచ్చి పోషించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. చేనేత పారిశ్రామికులు మిగతా అందరు కార్మికులు రోజంతా సమ్మె చేశారు. గ్రామంలోని కొట్లవారంతా హర్తాళ్ చేశారు.

కప్పలదొడ్డిలో చేనేత సంఘ సభ

కప్పలదొడ్డి, మార్చి 18

కప్పలదొడ్డిలో యీ రోజున కార్మిక దినోత్సవం జయప్రదంగా జరిగింది. ఉదయం ప్రభాత్ భేరీ, సాయంత్రం పూరేగింపు, బహిరంగ సభ చేనేత పారిశ్రామిక సంఘ యాజమాన్యన జరిగాయి. సభలో కృష్ణాజిల్లా చేనేత ... వివాద చట్టం రద్దుకావాలనీ; చేనేతవారికి కనీస మజూరీలు, మాలు గ్యారంటీ చేయాలనీ తీర్మానాలు చేశారు. యీ రోజున కొంత మంది చేనేత పారిశ్రామికులు పనులుమానేసి హర్తాళ్ చేశారు.

మంగళగిరిలో కార్మికుల సభ

మంగళగిరి, మార్చి 18

కృష్ణా సిమెంటు వర్కర్సు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం కామ్రేడ్ ... రంగారావుగారి అధ్యక్షతను జరిగింది. ... సిమెంటు ఫ్యాక్టరీ, ... కంపెనీ, ... కంపెనీ, పొగాకు కంపెనీలలో పనిచేయు కార్మికులు వచ్చారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ క్రిష్ణమూర్తి హుయ్యద్దు, కామ్రేడ్ ... శివరామకృష్ణయ్యగార్లు కార్మికుల ... కోర్కెలను గురించి మాట్లాడారు.


అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ మహాసభ ఆమోదించిన కనీస కోర్కెల తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ, రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు వెంటనే చర్యతీసుకోవాలని తీర్మానించారు.

సిమెంటు ఫ్యాక్టరీ యజమానులు సంఘానికి మెమోరాండంను అంగీకరించాలని ...

తెనాలిలో బహిరంగసభ

తెనాలి, మార్చి 18

పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్వర్యాన ... ఉపసంహరించుకోవాలనీ, కార్మికుల ప్రాథమిక కోర్కెలను గుర్తిస్తూ శాసనాలు తీసుకురావలెననీ, మదరాసు ప్రభుత్వం ప్రజారక్షణ చట్టాన్ని రద్దుచేసుకోవాలనీ తీర్మానాలు చేయబడ్డవి.



కమ్యూనిస్టులపై నిర్బంధ పరంపరలు

ఒరిస్సా ప్రభుత్వపు రహస్య సర్క్యులరు

మన మద్రాసు ప్రభుత్వం లాగానే ఒరిస్సా ప్రభుత్వంకూడా కమ్యూనిస్టులమీద పూర్తిగా నల్లశాసనమీద బంది తోలినట్లుగా దాడిసాగించమని స్థానిక పరంకుశ ఉద్యోగులకు రహస్య సర్క్యులర్లు జారీచేసింది.

అప్పుడే అనేకచోట్ల ముఖ్యంగా కటక్, గంజాంజిల్లాలలో పోలీసుల నిర్బంధవిధానం ...

... వర్కర్లపై తరచు ప్రయోగింపబడేది.

ఇప్పుడు అదేఆయుధాన్ని కమ్యూనిస్టులపై మరల్చారు.

సర్క్యులరులో "కమ్యూనిస్టుపార్టీకి హింసయందు నమ్మకముంది. యిప్పుడున్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థను ..."

... వర్గ నాయకులను బంధించారు.

ఇప్పుడో: అమాత్య రాయబార ప్లానులన్నీ ముక్కలు చెక్కలై — తప్పనిసరిగా కాంగ్రెసు పోరాటం ప్రారంభించేముందు - సాధ్యమైనంత మంది కమ్యూనిస్టులను జైళ్ళలోకి పంపుతున్నారు.

అయితే 1929 లో పండిత మోతీలాల్ నెహ్రూ సామ్రాజ్యవాదుల యెత్తులను తగ్గపరచడానికి ప్రయత్నిస్తే .... ఈనాడు కాంగ్రెసు ప్రధాని హరికృష్ణ మెహతాబ్ తనే సామ్రాజ్యవాదుల కుట్రకు దోహదమిస్తున్నారు....

ఇదే నేటి వైపరీత్యం.

ఈనాటి పోలీసురాజ్యం రేపు స్వాతంత్ర్యాన్ని సాధించలేదు.

ఇది పరంకుశ సామ్రాజ్యవాదులు మన స్వాతంత్ర్య ఉద్యమాన్ని చీల్చి, దెబ్బకొట్టడానికి ఉపయోగపడేమార్గం.

రహస్య సర్క్యులర్

... 1930 ప్రాంతాల ...

ఉపాధ్యాయుల సమ్మెకు రహస్య బ్యాలెట్

ఉపాధ్యాయులు తమ కోర్కెలను నెరవేర్చుకునేందుకు ప్రత్యక్షచర్యకు పూనుకోవలెనా లేదా, అను విషయం రహస్యబ్యాలెట్ ద్వారా తేల్చుకోవాలని కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయసంఘ ప్రధాన కార్యదర్శి. డి. వెంకట్రామయ్యగారు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు.

కాంగ్రెసు మంత్రులు అధికారంలోకి వచ్చారు. వీరి విజయానికి మనమెంతో తోడ్పడ్డాం. ప్రజామంత్రులు అధికారాన్ని స్వీకరించగానే ఆర్థికలితో మాదే మన ఉపాధ్యాయుల జీతాల హెచ్చుచేయబడునని ...

... సోదరీ సోదరులందరూ జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘముతో సభ్యులుగా చేరి, ఏప్రియల్ 19, 20 తేదీలలో గుంటూరులో జరుగు రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ మహాసభకు ...

... మనకున్న ఇబ్బందులను చర్చించి తగిన ప్రత్యక్ష కార్యక్రమాన్ని నిర్ణయించుకొనుటకు మార్చి 8 వ తేదీన బెజవాడ లక్ష్మీటాకీస్‌లో జరిగిన జిల్లా ప్రాథమికోపాధ్యాయ మహాసభలో నిర్ణయించబడినది. మహాసభ తీర్మానాలు పత్రికలద్వారా, కరపత్రములద్వారా ఉపాధ్యాయ సోదరీ, సోదరులు తెలుసుకొనుంటారు.

మన హక్కులను సాధించుకోడానికి ప్రత్యక్ష చర్యకు పూనుకొమటా లేదా అనే సమస్యపై రహస్య బ్యాలటుద్వారా ఉపాధ్యాయ సోదరీ సోదరుల అభిప్రాయం తెలుసుకోడానికి మార్చి 15 నుండి ఏప్రియల్ 15 వరకు గడువు నిర్ణయించబడినది. గనుక వెంటనే ప్రతి సెంటరులో ఉపాధ్యాయ సోదరీ సోదరులంతా తమ అభిప్రాయాలను వెల్లడించాలి.

అన్ని తాలూకాలలోను వివిధ రకముల యాజమాన్యాల క్రిందనున్న ఉపాధ్యాయ ...

జిల్లా యాక్షన్ కమిటీ తీర్మానాలు

బెజవాడ, మార్చి 18

కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ యాక్షన్ కమిటీ 16-3-47 న బెజవాడలో శ్రీ తంగిరాల సుబ్బారావుగారి అధ్యక్షతన సమావేశమై యీ దిగువ తీర్మానాలు చేశారు.

తాత్కాలికముగా యీ దిగువవారిని కార్యవర్గ సభ్యులుగాను, నియమావళి సభ్యులుగాను ఎన్నుకోవడమైనది.

శ్రీ తంగిరాల సుబ్బారావుగారు అధ్యక్షులుగను, శ్రీ జి. యోహాన్ భాగవతార్‌గారు ఉపాధ్యక్షులుగను, డి. వెంకట్రామయ్య కార్యదర్శిగను మరి 8 మంది కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకోబడిరి.

8 గురు సభ్యులుగల ఒక నియమావళి సంఘమును కూడా యేర్పాటు చేసిరి. ఈ కార్యవర్గము నియమావళి ప్రకారం స్థిరమైన యేర్పాట్లు జరుగువరకు మాత్రమే అమలులో వుంటుంది.

పైన యెన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను గుంటూరులో జరుగు రాష్ట్ర ఉపాధ్యాయ మహాసభకు డెలిగేట్లుగా పంపించవలెననీ, చందాలు విరివిగా సేకరించాలనీ, మొదలగు తీర్మానాలు చేయబడ్డాయి.

హిందీ టీచర్లజీతాలు రివైజ్‌డు స్కేల్సులో తగ్గినవి

బెజవాడ, మార్చి 15

రాష్ట్ర భాషాప్రచారకులు, ఇతర పండితులు, మున్షీలతోపాటు సమానముగా టీచరు డిప్లమాలను పొందియున్నను, పండితుల శ్రేణినుండి తొలగించబడ్డారు. అనగా 45-2-75 తీసుకుంటున్న డిప్లమా హోల్డర్లను 30-1½-50 స్కేలులోనికి దించారు. కేవలం పరీక్షలయందు తీర్ణులైన వారు లోగడ 30-1½-50 తీసుకొనుచున్నను, వారిని యధావిధిగా వుంచారు. స్కేళ్ళను పెంచడానికి పూనుకున్న ప్రభుత్వం ప్రచారకుల స్కేళ్ళను మాత్రం తగ్గించింది. నిర్మాణ కార్యక్రమములో నొక అంగమగు రాష్ట్ర ...

ముత్తుపల్లి అగ్రహారం హరిజన్లపై దౌర్జన్యాలు

ప్రతిఘటించాలని వ్యవసాయ కూలీల తీర్మానం

రేపల్లె, మార్చి 16

విన్నటిరోజున అక్కివారిపాలెంలో రేపల్లె తాలూకా వ్యవసాయకూలీ ప్రతినిధులసభ జరిగింది. ఈ సమావేశంలో 30 గ్రామాల నుండి 102 మంది కూలీప్రతినిధులు పాల్గొన్నారు. వ్యవసాయకూలీల సమస్యలపై విపులంగా చర్చలుజరిగాయి.

దప్పుల అనంతరం కూలీలకు రోజుకు 1-0-0 రూపాయి కనీసకూలిగాను, కొందర్ల పంటలో ... వంతు కౌలురేటుగాను నిర్ణయిస్తూ చట్టంచేయాలని సభలో తీర్మానించారు. జమీందార్లు, ధనికభూస్వాములు కౌలుదార్లను భూములనుండి తొలగించకుండా ...

పంచాయితీకోర్టు ఎన్నికల్లో రైతుసంఘ అభ్యర్థుల విజయం

మునగాల, మార్చి 18

మునగాల పరగణా రేపాల గ్రూపు పంచాయితీ కోర్టు ఎన్నికలు నిన్న జరిగాయి. ఈ ఎన్నికలలో మునగాల జమీన్ రైతుసంఘం తన అభ్యర్థులను నిలిపింది. వీరిని పరగణా కమ్యూనిస్టుపార్టీ బలపరచింది. కాంగ్రెసు బలగాలతో జమీందారీ తొత్తులు, గ్రామపెత్తందారులు వీరికి పోటీగా నిలిచారు. రైతుసంఘ అభ్యర్థులను ఎన్నుకుంటే అరెస్టులు జరుగుతాయనీ, రిజర్వు వస్తుందనీ పుకారులు లేవదీశారు.

... వాడుల ఉత్సాహం చల్లారింది. కాని ఎన్నికలు జరక్కుండా వాయిదా వేయించాలని అనేక పేచీలు పెట్టారు. ఇందువల్లకూడ ఫలితం లేకపోయింది. చివరకు పోటీనుండి విరమించుకున్నారు. రైతుసంఘ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడింది.

లంక రైతులపై పోలీసుల దౌర్జన్యం

చల్లపల్లి, మార్చి 18

చల్లపల్లి ఎస్టేటు లంకల్లో జమీందారుగారి పొలాలలో మకాంవేసిన రిజర్వు పోలీసులు నిన్న రెల్లు మేస్తున్న సుమారు 60 పశువులను అక్రమంగా బందెలదొడ్డిలో పెట్టారు. గొడ్ల కాపర్లను అరెస్టు చేశామంటూ దౌర్జన్యంగా లాక్కుపోతుండగా గాజుల్లంక రైతులు విని వారంట్లు చూపి తీసుకువెళ్ళమని చెప్పారు. వారంట్లు లేనందున పోలీసులు వారిని విడిచిపెట్టారు.

అక్కడినుండి పోతూ చింతల్లంక నుండి యింటికి వస్తున్న ఒక గాజుల్లంక యువకుణ్ణి ఒంటరిగా పట్టుకుని బూతులు తిడుతూ లాఠీలతో కొట్టారు. బూటులతోకూడ తన్నినట్లు తెలుస్తోంది.

మలబారు పోలీసుకూడ రాబోతున్నదనీ గ్రామాలు ధ్వంసం చేస్తుందనీ పుకార్లు లేవదీస్తున్నారు. త్వరలో 50 మంది గాజుల్లంక రైతులపై కేసు బనాయిస్తారట.

ఈ పోలీసు దౌర్జన్యాలకు ఏ కొద్దిమంది జమిందారీ అనుకూలురో తప్ప మిగతా ప్రజ అంతా ఆందోళన చెందుతున్నారు.

ఆత్మకూరు తాలూకా రైతు ప్రతినిధుల సభ

మార్చి 26 తూర్పుకంభంపాటిలో

ఆత్మకూరు తాలూకా రైతుసంఘ నూతన వార్షిక సమావేశం మార్చి 26 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తూర్పు కంభంపాటి గ్రామంలో జరుగుతుంది. ప్రతినిధులు, ప్రజలు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలి. ...

గుడివాడ తాలూకా రైతు మహాసభ

మార్చి 27 న రిమ్మనపూడిలో

అధ్యక్షులు: కామ్రేడ్ ...

ప్రారంభకులు: ...

కర్నూలుజిల్లా మున్సిపల్ కార్మిక మహాసభ

ఏప్రిల్ 13 న కర్నూలులో

కర్నూలుజిల్లా మున్సిపల్ వర్కర్సు ఎంప్లాయీస్ మహాసభ ఏప్రిల్ 13 న ...

నెల్లూరు ప్రిన్సిపాల్ దుర్మార్గం

14 మంది విద్యార్థులకు హాలు టిక్కట్లు నిరాకరించాడు

నెల్లూరు, మార్చి 18

నెల్లూరు వి. ఆర్. కాలేజీలో డిస్మిస్సన్‌కు వ్యతిరేకంగా జరిగిన సమ్మె సందర్భంలో 47 గురు విరాహారదీక్ష పూనిన విషయం అందరికి తెలిసినదే. అప్పుడు పట్టణంలోని పెద్దలు జిల్లాజడ్జీ, జిల్లా కలక్టరు ప్రముఖ న్యాయవాదులు టి. వి. శివరామయ్య, మాల్కొండయ్య, ఆర్. దశరథరామిరెడ్డిగార్లు ...

కాని ఈ కథ సెట్టుకొని ... కమిటీ కార్యదర్శి, ... కుంటి సాకుతో 14 మంది ... పరీక్షకు ఒక్కదినం ముందు ... తేదీనాడు పరీక్షకు పోపీకుండా ... వీరికన్నా ఎక్కువ దినము ... చాలమంది విద్యార్థులను పరీక్షకు ... నిరిమాత్రం పంపలేదు.

... పైన చెప్పిన 14 విద్యార్థులలో 10 మంది మొదటి తరగతిలో ... గిన వారున్నారు. ఈ విషయమై ... చాల ఆందోళనగా వుంది. కమిటీ ... ప్రిన్సిపాల్ చర్యను, ... వహించి యిప్పుడూరకున్న పెద్దలను ...

కోనసీమలో టెక్స్‌టైల్ కమీషనరు అక్రమాలు

చేనేత సంఘ కార్యదర్శి ఖండన

చెయ్యేరు, మార్చి 17

తూర్పుగోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక సంఘ కార్యదర్శి పడాల రామారావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

మార్చి రెండవవారంలో కొత్తగా తూర్పుగోదావరి జిల్లాలో నియమించబడిన ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ టెక్స్‌టైల్ కమీషనర్ (ఐ. ఎ. టి. సి.) కోనసీమ (అమలాపురం, కొత్తపేట, రాజోలు తాలూకాలు)లో పర్యటనం చేశారు. ఈ సందర్భంలో, ముమ్మిడివరం, అమలాపురం, జగ్గన్నపేట వగైరా ప్రాంతాలలో, ఆంధ్రరాష్ట్ర చేనేత కార్మికసంఘం మెమోరాండాలు సమర్పించింది. మెమోరాండాలకు సమాధానంగా, అద్దరు వాడాలనీ, కొత్తమగ్గాలు రావనీ సమాధానం చెప్పారు.

మాలు కరువుకు ప్రధాన కారణం, మాలు దొంగవ్యాపారానికి కేంద్రాలైన మిల్లులే అన్న విషయం మరచిపోయి, యీయన అమాయకులైన చేనేత పారిశ్రామికులను హింసించారు. ...

గుడ్డ పంపకంలో అక్రమాలు

జిల్లాపుద్యోగి నిర్లక్ష్యం

వీరవాసరం, మార్చి 18

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు ... పెద్దార రామచంద్రరావుగారి ...

భీమవరం తాలూకా వీరవాసరం గ్రామంలో మిల్లుగుడ్డ పంపకం ... పద్ధతి వచ్చాకకూడా అధ్వాన్నంగానేవుంది.

... 1946 వ సంవత్సరం ...

... కాపీ ఆఫీసరు యిదుగో, అదుగో అని నాలుగురోజులు యిక్కడ మకాంవుండికూడా కాలయాపన చేసి, ...

ఒక్క గ్రీసు టర్కీల్లోనే కాదు

ఇతర ప్రాంతాల్లో ఇతరవిధాల జోక్యం కలిగించుకో నిశ్చయించాం

అమెరికా విదేశాంగ సహాయ కార్యదర్శి ప్రకటన

వాషింగ్టన్, మార్చి 20

అమెరికా శాసనసభ విదేశ వ్యవహార ఉపసంఘం ఎదుట గ్రీసు టర్కీలకు సహాయాన్ని గురించి ట్రూమన్ ప్రతిపాదనపై చర్చ ప్రారంభమయింది.

ప్రభుత్వం తరపు విదేశాంగ సహాయ కార్యదర్శి ఆకిసన్ మాట్లాడారు. ఆకిసన్ ఈ దిగువ అంశాలను నొక్కి చెప్పారు:

"గ్రీసును ఆదుకోకపోతే, అక్కడి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా శిథిలమైపోతుంది. దానితో ప్రస్తుత ప్రభుత్వాధికారం పూర్తిగా తుడుచుకు పోతుంది.

"అలా జరుగుతే టర్కీపై దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. టర్కీకి తూర్పున, స్వాతంత్ర్య వ్యాకిస్తున్న దేశాలున్నాయి. గ్రీసు, టర్కీల్లో ప్రస్తుతప్రభుత్వాలు పోయి వియంతృత్వ ప్రభుత్వాలేర్పడితే ఈ ఆశయాలకు పెద్ద దెబ్బఅవుతుంది.

"గ్రీసుకి 30 కోట్లు, టర్కీకి పదికోట్లు ఇవ్వదలిచాము. ఓపివేరూపంలోనే ఇవ్వాలో అద్యతిపికే విడిచిపెట్టాలి. ఇదంతా అప్పురూపంగానే ఇస్తే గ్రీసుకది మోయలేని బరువు అవుతుంది."

ఒక ప్రశ్నకు జవాబుచెబుతూ ఆకిసన్ ఇలా అన్నారు.

"ఏంటనే సహాయం అందకపోతే కొద్ది వారాల్లోనే గ్రీసు కూలిపోతుంది. అమెరికా సహాయంచేయదు అనే అనుమానం కలిగితే వెంటనే కూలిపోవచ్చుకూడా"

"బ్రిటన్ ఖాళీచేస్తున్న స్థానాన్ని అమెరికా ఆక్రమించుకోవడం కాదిది. ఇదంతా అమెరికా ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ఆచరించే జరుగుతుంది" అని వారొక ప్రశ్నకు జవాబు చెప్పారు.

తరువాత ఇలా అన్నారు:

"ఒక్క గ్రీసు, టర్కీల్లోనే కాదు. ఇంకా ఇతరప్రదేశాల్లో, ఇతరరూపాల్లో, అమెరికా ఇలాగే చేయదలచుకుంది. ఇటీవల హాంగరీ విషయంలో అమెరికా తీసుకున్న చర్యలు కూడా ఈ దృక్పథంతోనే. (హంగరీలో ఫాసిస్టు నియంతృత్వాన్ని తిరిగి స్థాపించడానికి జరిగిన కుట్ర బయటపడింది. కుట్రదారులను అరెస్టు చేసినందుకు అమెరికా అందించింది.)

"దక్షిణ కొరియాలో కూడా అమెరికా ఆర్థికసహాయం అవసరం అవుతుంది."

చైనా ప్రభుత్వంలో కమ్యూనిస్టులను తప్పకుండా చేర్చవలసిందని తామెవ్వరూ సూచించలేదనీ, ప్రభుత్వాన్ని విస్తరించవలసిందనే సూచించామనీఒకప్రశ్నకుజవాబు చెప్పారు. చర్చ యింకా సాగుతూంది.

గ్రీస్ స్వాతంత్ర్య యోధులపై పెద్దదాడి

సాలోనికా, మార్చి 20

గ్రీస్ పరిస్థితులను గురించి విచారణ జరపడానికి భద్రతాసంఘాన్నియమించింది. ఈ సంఘటన తన విచారణ సందర్భంలో గ్రీక్ గెరిల్లా ప్రధాన కార్యాలయానికివెళ్లింది. అక్కడ, గ్రీక్ గెరిల్లా సర్వసేనాధిపతి మార్కోస్, అన్న వేళకు రాలేదన్న నెపంతో విచారణసంఘంలోని బ్రిటన్-అమెరికా-ఆస్ట్రేలియా మొదలయిన ప్రతినిధులు మొన్న వెనక్కు వచ్చేశారు. ఇది ట్రూమన్ ప్రకటన జరిగిన 1, 2 రోజుల్లో జరిగింది. సోవియటు, పోలెండు ప్రతినిధులు మాత్రం వెనక్కు రాలేదు.

సోవియటు, పోలెండు ప్రతినిధులక్కడే ఉండగాన్నే గెరిల్లాలు తమ కార్యకలాపాలు అవకాశంగా తీసుకుంటున్నారనీ, అప్రాంతంలో గెరిల్లాలపై తిల్లవాడుకాముఖ 'పెద్ద ఎత్తున దాడిచేయ నిశ్చయించామనీ గ్రీసు ప్రభుత్వం ఈవేళ ప్రకటించింది. ఈవిధంగా

వారినికూడా వెనక్కు రప్పించివేయాలని వీరి ఉద్దేశం.

నడివీధిలో కమ్యూనిస్టు ప్రముఖుని హత్య

ఈవేళ సాలోనికాలో జాన్ జెర్గాన్ అనే కమ్యూనిస్టు ప్రముఖుని ఫాసిస్టు హంతకులు నడివీధిలో హత్యచేశారు. ఇతను లోగడ వ్యవసాయశాఖమంత్రిగా పనిచేశారు.

తమతో ఐక్యతకోసం ఆశయత్యాగం చేయాలట

ఫ్రెంచి కమ్యూనిస్టులకు సోషలిస్టు ప్రధాని ఉపదేశం

పారిస్, మార్చి 20

ఇండోచైనాలో ప్రస్తుత ఫ్రెంచి ప్రభుత్వ దురాక్రమణ విధానాన్ని కొనసాగించడానికి 864 కోట్ల 30 లక్షల ఫ్రాంకులు కావాలట. ఇందుకు ఫ్రెంచిప్రభుత్వం ఈవేళ శాసనసభలో ప్రతిపాదన పెట్టింది.

అసెంబ్లీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడైన జాక్స్ డుక్లాస్ తనపక్షం ఈ ప్రతిపాదనను బలపరచదు అని స్పష్టపరిచాడు. "ఇండోచైనాలో డాక్టరు హో-చి-మిన్ ప్రభుత్వం నిజమైన ప్రజాప్రభుత్వం. దానితో యుద్ధం కాదు కావలసింది; సంప్రతింపులు ప్రారంభం కావాలి," అని డుక్లాస్ అన్నాడు.

ఫ్రెంచి సోషలిస్టుప్రధాని రెమాడియర్ మాట్లాడుతూ, "ఫ్రాన్సు ప్రయోజనాలను కాపాడడంలో మీరు గొప్ప దీక్షను, ధైర్యసాహసాలను కనబరిచారు" అని కమ్యూనిస్టులను పొగుడుతున్నట్లు మాట్లాడాడు. "కాని, ఈనాడు మీరు ఫ్రాన్సు శ్రేయస్సుకు భంగకరంగా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ ప్రతిపాదనను మీరు వ్యతిరేకించినట్లయితే, ఇప్పటికే పెరుగుతూన్న కమ్యూనిస్టు, తద్వ్యతిరేక దీలిలు మరింత తీవ్రమవుతాయి. అలాజరగకుండా చేయడానికేసోషలిస్టులను ఇతర మితవాదపక్షాలు మొదటి నుంచీ ప్రయత్నిస్తున్నాయి" అని, ఆ తప్పంతా కమ్యూనిస్టులందే అన్నట్లు మాట్లాడాడు.

"కాబట్టి, దేశంలో ఐక్యతకోసమైనా ఈప్రతిపాదనను బలపరచండి,"అని వింతగా వాదించాడు. ఈ ప్రతిపాదనను తనపట్ల విశ్వాస తీర్మానంగా పరిగణిస్తున్నా నంటూ రెమాడియర్ ముగించాడు.

రెమాడియర్‌కు డుక్లాస్ ఇలా జవాబు చెప్పాడు: "ఈప్రతిపాదనను మేము వ్యతిరేకించినంతమాత్రాన ఫ్రాన్సు సర్వనాశనమయిపోతుందని మీరనుకోవడం పొరపాటు. లక్షలకొలది కార్మికులకు మేము ప్రాతినిధ్యం వహిస్తున్నాము. ఫ్రాన్సు ఇంతమాత్రానికే ధ్వంసం కాకుండా కాపాడడానికి వారు సిద్ధంగా ఉన్నారు."

తరువాత చర్చ కసినారంనాటికి వాయిదా పడింది

చైనా కమ్యూనిస్టులను మిలిటరీబలంతో అణచలేరు

'మాంచెస్టరు గార్డియన్' వ్యాఖ్య

మాంచెస్టరు, మార్చి 20

"మిలిటరీబలంతో చైనా కమ్యూనిస్టులను ఓడించలేరు. తమ ముఖ్యనగరమైన యెనాన్ పోవడం కమ్యూనిస్టులకు పెద్దదెబ్బే. కాని, అంతటితో వారు తమ పోరాటాన్ని విరమించుకుంటారనుకోవడం పట్టిభ్రమ. వారు తమ పోరాటాన్నంతా గెరిల్లా పద్ధతుల్లోనే నడపగలరు," అని 'మాంచెస్టరు గార్డియన్' పత్రిక ఈవేళ సంపాదకీయం రాసింది.

"తన సేనలతో కమ్యూనిస్టులను హతమార్చేస్తానని చంగ్-కై-షేక్ అనుకోవడం పొరపాటని అందరూ గుర్తించారు. కొమింటాంగు పార్టీలో కిరుగుణ్డిన అభివృద్ధి నిరోధకులు ప్రభుత్వంపై పెత్తనం చలాయిస్తూ, దేశాన్ని సర్వనాశనం చేస్తున్నంతకాలం, చైనా ప్రజల్లో అత్యధికసంఖ్యాకులయిన రైతాంగం కమ్యూనిస్టులవైపు మొగ్గక తప్పదు." అని ఈ పత్రిక తెలిపింది

వీట్-నామ్ ప్రతినిధి అరెస్టు

పారిస్, మార్చి 20

పారిస్‌లోని వీట్-నామ్ ప్రతినిధివర్గ ఉపనాయకుడు దోంగ్-బాచ్-మాయ్‌ను ఫ్రెంచి పోలీసులు ఈవేళ అరెస్టు చేశారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పకుండా దౌర్జన్యంగా అతనిని తీసుకుపోయారు

ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ, ఇందుకు సంజాయిషీ, క్షమార్పణ చెప్పుకోవలసిందని ప్రతినిధివర్గనాయకుడు ఫ్రెంచి వలసదేశ మంత్రి మౌటెట్‌కు జాబు పంపాడు.

ఇండో-చైనాలో జపాను వ్యతిరేక పోరాటంలో మొదటినుంచీ అగ్రశ్రేణిలో నిలబడ్డవారిలో ఒకరు దోంగ్-బాచ్-మాయ్. వీట్-నామ్ ప్రజలు అతనిని తమ ప్రజాపరిషత్తు సభ్యునిగా ఎన్నుకొన్నారు. వీట్-నామ్ ప్రతినిధివర్గంలో అతనిని సభ్యునిగా చేర్చినప్పుడు ఫ్రెంచి ప్రభుత్వం మొదట్లో ఏలాంటి ఆక్షేపణ తెలుపలేదు అని ప్రతినిధివర్గనాయకుడు ఈవేళ తెలియజేశాడు. కాని, ఈ మధ్య ఇండోచైనాలోని ఫ్రెంచి మిలిటరీ అధికారులు, అతనిపై అబద్ధపు హత్యానేరాలు మోపి అరెస్టువారంటుఇచ్చారు దీనిని అవకాశంగా తీసుకొని, ఈ మధ్య ఫ్రెంచి శాసనసభలో అభివృద్ధి నిరోధక సభ్యులు అతనిని హంతకుడంటూ నానా దుర్భాషలాడి, అతనిని శాసనసభలోకి ప్రవేశించకూడదన్నారు. శాసనసభలోని కమ్యూనిస్టులు ఈ ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు.

వీట్-నామ్‌తో ఫ్రాన్సు పరోక్ష సంప్రదింపులు

పారిస్, మార్చి 20

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కృషిఫలితంగా ఫ్రెంచి ప్రభుత్వం వీట్-నామ్‌పట్ల తనకు గల ద్వేషాన్ని మార్చుకోవలసివస్తూంది.

కాని, డాక్టరు హో-చి-మిన్ ప్రభుత్వంతో సరాసరి సంప్రతింపులు ప్రారంభించడానికి ముఖం చెల్లక, కొచ్చిన్ చైనా రాష్ట్రంలోని తమ కీలుబొమ్మ ప్రభుత్వం ద్వారా పరోక్ష సంప్రతింపులు ప్రారంభించారు. ఈ సంప్రతింపుల్లో కూడా కొచ్చిన్ చైనాను ఏకఖండంగా పరిగణించాలన్న వీట్‌నామ్ కోరికకు వీరు గార్పడానికి ప్రయత్నిస్తున్నారు.

పంజాబుపరిస్థితి బాగుపడుతోంది

గవర్నర్ మరో నిర్బంధచట్టం చేశాడు

మొత్తం మరణాలు 2049; తీవ్రంగా గాయపడ్డవారు 1103

లాహోర్, మార్చి 20

పంజాబు ప్రజారక్షణ ఆర్డినెన్సు స్థానే, ప్రజారక్షణచట్టం 1947 అనేదానిని గవర్నర్ అమలు జరిపాడు. దీనికి వైస్రాయి ఆమోదించాడు.

ఈ చట్టంలో ఆర్డినెన్సులో వున్న నిర్బంధాలు, నియమాలు అన్నీ వున్నవి. అందుతో పాటు ఈక్రింది కొత్తషరతులు చేర్చారు.

(1) ఏ వార్తనైనా ప్రభుత్వం తనకు ఇష్టంవచ్చిన రీతిగా ప్రకటించాలని పత్రికలను కోరడానికి అధికారం.

(2) సమిష్టి జరిమానాలను వేయడానికి, కొట్లాటల్లో గాయపడినవారికి, నష్టపడినవారికి నష్టపరిహారం యివ్వడానికి ప్రభుత్వానికి అధికారం.

ఇంతవరకు 2 వేల మరణాలు

ఇంతవరకు కొట్లాటల్లో రెండువేల 48 మంది మరణించినట్లు, 11 వందల ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలినట్లు అధికారరీత్యా తెలుస్తున్నది.

కొట్లాటల స్థితి

లాహోరులో గతరాత్రికూడ ఒక షాపుకు నిప్పంటించడం జరిగింది. రావల్పిండి ప్రాంతంలో ఇంకా విద్వేష వాతావరణం ఉంది. మిగత జిల్లాలలో కొత్త ఘటనలేవీ జరగలేదు.

19 వ తేదీ మధ్యాహ్నంవరకు నష్టాలు. పట్టణాలలో మరణసంఖ్య 611; తీవ్రంగా గాయపడ్డవారి సంఖ్య 944.

పల్లెలలో మరణసంఖ్య 1438; తీవ్రంగా గాయపడ్డవారి సంఖ్య 159;

రావల్పిండి, అటక్ జిల్లాల లెక్కలు సరిగా తెలియలేదు. కాని ఆ లెక్కలు పూర్తిగా తెలిస్తే ఈ మరణసంఖ్య మరిపెరిగిపోవచ్చునని అనుమానంగా ఉందని అధికార ప్రకటనే తెలుపుతున్నది.

రావల్పిండిలో ఇంతవరకు మూడువందల మందిని అరెస్టుచేశారు. ప్రధాన వీధుల్లోని అంగళ్ళింకా మూతబడేఉన్నవి.

హిందూ మహాసభ అధ్యక్ష కార్యదర్శులను పంజాబులో ఉండకూడదని ఇచ్చిన ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించుకున్నది.

లీగుతో సహకరించడంలేదు

హరిజన శాసనసభ్యుల ప్రకటన

లాహోరు, మార్చి 20

8 మంది పంజాబు హరిజనశాసనసభ్యులు ఈరోజొక ప్రకటనచేశారు. మంత్రివర్గనిర్మాణంలో లీగుతో తాము సహకరిస్తున్నట్లు కొందరు వదంతులు బయలుదేరదీశారని వారు తెలిపారు. ఆ వదంతులు తప్పని ఖండించారు.

పంజాబును విభజించరాదు

బాబా ఖరక్ సింగ్ ప్రకటన

పంజాబును విభజించరాదని కేంద్ర అకాలీదళ అధ్యక్షుడు బాబా ఖరక్ సింగ్ ఒ..

ప్రకటన చేసాడు. అందులో ఇలాఅన్నాడు

"జాట్ మహాసభలో పంజాబును [illegible]ంచాలని తీర్మానించారు. అది సిక్కుల విరుద్ధమైనది, నష్టకరమైనది అనతరు [illegible] దేవ సింగు, సిక్కు పంథిక్ బోర్డు ప్రతినిధి ఉండికూడ అధ్యక్షతవహించటం వరికాదు."

పెషావర్‌లో రెడ్‌షర్టుల శాంతిప్రచారం

పెషావర్, మార్చి 21

రెడ్‌షర్టులు పదివేలమంది పట్టణంలో శాంతి ప్రచారం చేస్తున్నారు. హిందు, సిక్కుల అంగళ్ళను తెరచేట్టు చేస్తున్నారు.

బెంగాలులో అశాంతి సూచనలు

ఆపడానికి ప్రయత్నాలు

పాట్నా, మార్చి 20

బీహారు మంత్రి బెంగాలు ప్రధాని సుహ్రావర్దీకి ఇలా ఒక అత్యవసరమైన టెలిగ్రాం పంపారు:

"మార్చి 23 వ తేదీ పాకిస్తాన్ దినోత్సవం జరుగుతుందట. అందుమూలంగా ప్రజల్లో భీతావహం కలిగినట్లు నౌఖలీనుండి గాంధీజీకి వస్తున్న వార్తలు తెలుపుతున్నవి. అలాంటి ప్రదర్శనాలను ఆపడం అవసరం.

"పాకిస్తాన్ వ్యతిరేక దినోత్సవాలన్నీ, పంజాబు దినోత్సవాలను బీహారు ప్రభుత్వం నిషేధించింది."

నౌఖలీలో శాంతి చెడుతున్నదని ముఖర్జీ

కలకత్తా, మార్చి 20

హిందూమహాసభ నాయకుడు శ్యామప్రసాద్ ముఖర్జీ నౌఖలీ చాంద్‌పూర్‌లలో మతవిద్వేషాలు తిరిగి బయలుదేరుతున్నవని ఇలా చెప్పాడు.

"ఇప్పటికీ దోపిడీలు, కొట్టడం, తగులబెట్టడం జరుగుతున్నవని మాకు జాబులు వస్తున్నవి. మార్చి 23 వ పాకిస్తాన్ దినోత్సవం జరుప నిశ్చయించడంతో పరిస్థితి మరింత విషమించింది. నాకు జిల్లాలనుండి వచ్చిన తంతి వార్తలను గవర్నరుకు, మంత్రులకు పంపాను. 23 వ తేదీ ప్రదర్శనలు ఆపి, తిరిగి కొట్లాటలు రాకుండా చూడాలని కోరుతున్నాను."

నిషేధాలున్నచోట సభలు కూడదని ప్రభుత్వ ప్రకటన

బెంగాలు ప్రభుత్వం ఇలా ప్రకటించింది: "పాకిస్తాన్ దినోత్సవం మార్చి 23 న జరుగుతుంది. ఎక్కడ సభలు, ఊరేగింపులపై నిషేధాజ్ఞలున్నవో అక్కడ ఉత్తర్వులను ధిక్కరించరాదు. నిషేధాలున్నచోట సభలు, ప్రదర్శనాలు జరపడానికి ప్రభుత్వం అనుమతించదు."

అరెస్టు చేయవచ్చి ప్రజలపై కాల్చారు

మలబారులో పోలీసుదురంతాలు

కాలికట్, మార్చి 20

కురుంబరనాడ్ తాలూకాలో మోకేరి అనేచోట ఒక కమ్యూనిస్టును అరెస్టుచేయడానికై వెళ్ళిన పోలీసు సబిన్‌స్పెక్టరు అక్కడ మూగిన ప్రజలమీద రివాల్వరుతో కాల్చాడనీ, ఒకరు గాయపడ్డారనీ తెలుస్తూంది.

పోలీసుదౌర్జన్యాన్ని సహించలేక ప్రజలు అరెస్టుచేయ వెళ్ళిన పోలీసులపై [illegible] కన్నారట. కమ్యూనిస్టులు దౌర్జన్యం చేసినట్లు [illegible] పంపిన [illegible] స్పెక్టర్ జనరల్‌కు [illegible]

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada

END OF ISSUE